# తెగిపడినచోట తెగబడటమే

లక్ష్మింపేట మారణకాండపై నిరసన కవిత్వం



# 'తెగిపడిన చోట తెగబడటమే'

## లక్ష్మింపేట మారణకాండపై నిరసన కవిత్వం

*సంపాదకులు :*

**తుల్లిమల్లి విల్సన్ సుధాకర్**

**డా॥ నూకతోటి రవికుమార్**

**డా॥ కోయి కోటేశ్వరరావు**

# తెగిపడిన చోట తెగబడడమే

*లక్ష్మింపేట మారణకాండ నిరసన కవిత్వ సంకలనం*


*సంపాదకులు :*

*తుల్లిమల్లి విల్సన్ సుధాకర్*

*డా॥ నూకతోటి రవికుమార్*

*డా॥ కోయి కోటేశ్వరరావు*



*ప్రచురణ సంఖ్య :* 3

*ప్రచురణ కాలం :* మార్చి 2013

కాపీలు *:* 2000

*ప్రచురణ :*

**సాహితి - అధ్యయన వేదిక,** ఒంగోలు

*ప్రతులకు :*

డా॥ నూకతోటి రవికుమార్

పేర్నమిట్ట, సంతనూతలపాడు మండలం,

ప్రకాశంజిల్లా - 523 002

సెల్ : 9848187416

rnukathoti@yahoo.co.in

మరియు

అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలో

*e book : www.kinige.com*

*ప్రచురణ :*

శ్రీశ్రీ ప్రింటర్స్

విజయవాడ - 520 002

సెల్ : 9490634849

వెల : ₹ 150/-

లక్ష్మింపేట దళిత మృతవీరులు
నివర్తి వెంకటి, నివర్తి సంగమేశు,
బూరాడ సుందరరావు, చిత్తిరి అప్పడు,
బొద్దూరి పాపయ్యలకు, అమానుష దాడిలో
గాయపడి దిక్కుతోచని స్థితిలో ఉన్న దళితులకు...

## కృతజ్ఞతలు...

లక్ష్మింపేట దాడి సంఘటనను నిజాయితీగా ప్రపంచానికి పరిచయం చేసిన మీడియాకి, బాధితులకు అండగా నిలిచి పోరాడిన ఉద్యమకారులకు, కార్యకర్తలకు, కవితలు రాసిన కవులకు,

ఉద్యమంలో పాల్గొని సంఘీభావం తెలిపిన ఆర్‌పిఐ అధ్యక్షులు రాందాస్ అథవాలే, ఢిల్లీలో ధర్నాలో పాల్గొన్న రాంవిలాస్ పాశ్వాన్, ఎంపి తిరుమావళవన్, నేలపాటి శిమ్మిబాబు, డాక్టర్ ఉదిత్‌రాజ్, గద్దర్, గోరటి వెంకన్న, బొజ్జా తారకం, కత్తి పద్మారావు, మందా కృష్ణమాదిగ, ఎన్.జె. విద్యాసాగర్, పల్నాటి శ్రీరాములు, నూకతోటి బాబూరావు, గద్దం ఝాన్సీలతో పాటు అనేక ఉద్యమకారులకు

బాధితులకు అండగా నిలిచిన ఉద్యమంలో భాగస్వామ్యం వహించిన కుల నిర్మూలన పోరాట సమితి, బిసి మహాజన సమితి, ప్రజాకళామండలి, చైతన్య మహిళా సంఘం, మత్స్యకారుల రిజర్వేషన్ పోరాట సమితి, ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ, అఖిల భారత దళిత హక్కుల సమాఖ్య, దళిత స్త్రీ శక్తి, రైతు కూలీ సంఘం, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, తెలంగాణా ప్రజా ఫ్రంట్, పౌర హక్కుల సంఘం,మానవ హక్కుల సంఘం, అరుణోదయ, స్త్రీవిముక్తి సంఘటన, దళిత ఐక్యవేదిక, అంబేద్కర్ యువజన సంఘం, ఉస్మానియా, ఇఫ్లూ, సెంట్రల్, అంబేద్కర్ విశ్వవిద్యాలయాల విద్యార్థులు, తెలంగాణ విద్యార్థి సంఘం, ఓపిడిఆర్, విరసం, అమరుల బంధుమిత్రుల సంఘం, తెలంగాణ విద్యార్థి సంఘం, తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్, డిఎస్‌టియు, ప్రగతిశీల కార్మిక సమాఖ్య, మాల మహాసభ, జెఎన్‌యు, ఢిల్లీ విశ్వవిద్యాలయ స్కాలర్లకు, తెలంగాణ బహుజన ఫోరం, దళిత ప్రజా చైతన్య వేదిక, దళిత మహాసభ, ఎరుకుల హక్కుల పోరాట సమితి, ఎంఎస్ఎఫ్, బిఎస్‌పి, దళిత బహుజన ఫ్రంట్‌తదితర అనేక ప్రజా సంఘాలకు, నేతలకు, కార్యకర్తలకు, బహుజన కెరటాలు, కులనిర్మూలన, బాస పత్రికలకు.

## ప్రత్యేక ధన్యవాదాలు...

లక్ష్మింపేట దళిత మృతవీరుల స్మారకార్థం వెలువరిస్తున్న కవిత్వ సంకలానికి ఆర్థిక సాయం చేసిన ప్రముఖ దళిత కవి తుల్లిమల్లి విల్సన్ సుధాకర్, కినిగె అట్లూరి అనిల్, ప్రూఫులు దిద్దిన శిఖా ఆకాష్, అరసవిల్లి కృష్ణ, కోయి కోటేశ్వరరావు, కవర్‌పేజి డిజైన్ చేసిన ప్రముఖ చిత్రకారుడు అక్బర్‌కు, డిటిపి చేసిన శ్రీదేవి ఇంకా అజ్ఞాతంగా సహకరించిన అనేకమంది మిత్రులకు.

# ఇదీ వరుస...


తెగిపడిన చోట తెగబడడమే కర్తవ్యం — డా॥ నూకతోటి రవికుమార్ — 9

కులసంఘ నాయకుల్ని, కోండ్రు మురళిని క్షమించండి — డా॥ ఎం.ఎఫ్.గోపీనాథ్ — 13

1. భూగర్భశోకం — సతీష్ చందర్ — 19
2. మా కొక ఊరు కావాలి! — డా॥ ఎండ్లూరి సుధాకర్ — 24
3. మండల్ రథం మీద కమండల గీతం — తుల్లిమల్లి విల్సన్ సుధాకర్ — 27
4. లక్షింపేటా..! — డా॥ సి.కాశీం — 29
5. లక్షింపేట సాక్షిగా... — రావినూతల ప్రేమకిషోర్ — 31
6. ఓ కొత్త ప్రకటన — నేలపూరి రత్నాజీ — 33
7. నెత్తుటి పేట — జూపాక సుభద్ర — 36
8. కవికుమారులారా సిగ్గుపడకండి ఇది గొడ్డళ్ళభాష.. మీకెందుకులే.. — డా॥ పులికొండ సుబ్బాచారి — 37
9. భూమి మనుషులు — వొరప్రసాద్ — 39
10. సహనాన్ని ఆయుధంగా మలచాల్సిందే — చిట్టిపాటి — 41
11. బీసీ ఐతేంది వోసీ ఐతేంది పారింది మా నెత్తురే — కృపాకర్ మాదిగ — 44
12. నెత్తుటి ప్రశ్న — డా॥ కత్తి పద్మారావు — 46
13. మణికట్టు మీద పచ్చబొట్టు — డా॥ శిఖామణి — 49
14. నిషిద్ధకావ్యం! — శిఖా ఆకాష్ — 51
15. లక్ష్మింపేట హత్యాకాండ — డా॥ జి.వి.కృష్ణయ్య — 55
16. పంచనామా — పైడి తెరేష్‌బాబు — 57
17. మాయాస్వప్న విధ్వంసం — డా॥ విద్యాసాగర్ అంగలకుర్తి — 62
18. అతడు దేశ ద్రోహి — డా॥ జిలుకర శ్రీనివాస్ — 64
19. ఆ చూపుడు వేలు ఓటైమ్ మెషిన్! — ఝాన్సీ కె.వి.కుమారి — 66
20. ఇపుడు నా ఇంటిపేరు లక్ష్మింపేట — డా॥ బీరం సుందరరావు — 71

| | | | |
|---|---|---|---|
| 21. | మా వంతు | నేతల ప్రతాప్‌కుమార్ | 74 |
| 22. | దళితుడి సర్వనామం లక్షింపేట | డా॥ నూకతోటి రవికుమార్ | 76 |
| 23. | లోక పంచనామా | వేముల ఎల్లయ్య | 78 |
| 24. | వర్ణ వట వృక్షమా! | డా॥ దోనెంపూడి నారాయణరావు | 79 |
| 25. | 15 ఆగష్టు 2012 | రాపాక సన్ని విజయక్రిష్ణ | 82 |
| 26. | 'లక్ష్మింపేట' రూపంలో సారం | ఛాయారాజ్ | 84 |
| 27. | మేము ఏనుగులమై వస్తున్నాం... | డా॥ కాకాని సుధాకర్ | 85 |
| 28. | ప్రజాస్వామ్యం మరకలుబడ్డది! | సుజాత సూరేపల్లి | 87 |
| 29. | మాకు మా ఊరే కావాలి. | జుగాష్ విలి | 89 |
| 30. | నేను లక్ష్మింపేటను మాట్లాడుతున్న | వడ్డెబోయిన శ్రీనివాస్ | 91 |
| 31. | గునపాలై మొలుసుకొచ్చి | గూటం స్వామి | 94 |
| 32. | ఆయుధాల అవయవాలు | జ్వలిత | 96 |
| 33. | పాదం గర్భం దాల్చింది | ఖాజా | 99 |
| 34. | కారం | డా॥ ఎం.ఎం. వినోదిని | 101 |
| 35. | డెమో 'క్రూ' సి | జిల్లెళ్ల మెర్సీ విజేత | 104 |
| 36. | అంటుకున్న నెత్తుటి మంటలు! | పి.ఎస్.నాగరాజు | 105 |
| 37. | చిత్రిక | అరసవిల్లి కృష్ణ | 106 |
| 38. | తస్మాత్....జాగ్రత్త | కాట్రగడ్డ భారతి | 108 |
| 39. | లక్షింపేట రాక్షసత్వం | నడకుర్తి స్వరూపరాణి | 110 |
| 40. | చల్‌రే తమ్ముడూ | జనజ్వాల | 111 |
| 41. | కొత్త నిర్వచనం | పిల్లి మల్లికార్జున్ | 112 |
| 42. | మరణ వాఙ్మూలం | మద్దిరాల సిద్ధార్థ | 115 |
| 43. | ఇక ప్రతిపొద్దూ లక్ష్మింపేట మీదుగానే | బండి సత్యనారాయణ | 119 |
| 44. | దళితులపై దాడులు ఎన్నాండ్లు, ఎన్నేండ్లని ? | ఉప్పెన | 120 |
| 45. | నా కవిత | రాజు ఇ. దుర్గాని | 122 |
| 46. | భూమి ఎవడి సొత్తురా? | ఎం.కె.కుమార్ | 124 |
| 47. | భూమిపండు | సిరికి స్వామినాయుడు | 126 |
| 48. | ఏ కులం?... | దివికుమార్ | 128 |

| | | | |
|---|---|---|---|
| 49. | ఆత్మగౌరవ పతాక | సరికొండ నరసింహరాజు | 130 |
| 50. | నెగడు | కొండెపోగు. బి.డేవిడ్‌లివింగ్‌స్టన్ | 131 |
| 51. | లక్ష్మింపేట నరమేధం-నగ్నరూపం | డా॥ బద్దిపూడి జయరావు | 133 |
| 52. | ఉలిక్కి పడుతున్న ఊరి తలుపులు | మెర్సి మార్గరేట్ | 135 |
| 53. | కుల భారతం | బండి రుక్మిణీ ప్రసన్న | 138 |
| 54. | నీలిజెండా నెత్తుటి చరిత్ర | శ్రీదేవి కాకి | 140 |
| 55. | అక్షర నిరసన | కూకట్ల తిరుపతి | 144 |
| 56. | లక్ష్మింపేట విసిరిన ప్రశ్నలు | కె. బాబ్జి | 146 |
| 57. | నిన్ను తగలెట్ట | రెడ్డి రామకృష్ణ | 148 |
| 58. | చింకిపాత | చిత్తలూరి | 150 |
| 59. | నా చరిత్ర పేజీలు... | బిల్లా మహేందర్ | 153 |
| 60. | ముందడుగు | విజయకుమార్ పెదపూడి | 155 |
| 61. | చారెడు నేల కోసం | వంగాల సంపత్‌రెడ్డి | 158 |
| 62. | తలాపు దీపాలు | మొయిద శ్రీనివాసరావు | 160 |
| 63. | అశరఫ్ | పొన్నాల బాలయ్య | 162 |
| 64. | మనువాదాన్ని మంట్లె గలపాలె | పిట్టా సాంబయ్య | 164 |
| 65. | రండి! లక్ష్మింపేటకు | వనపట్ల సుబ్బయ్య | 166 |
| 66. | నిర్లజ్జీయులే!! | సడ్లపల్లె చిదంబరరెడ్డి | 169 |
| 67. | మళ్ళీ నువ్వురావాలి | ముమ్మిడివరపు సత్యనారాయణ | 170 |
| 68. | దగ్ధ దళిత నేత్రం | బొమ్మరాత యల్లయ్య | 172 |
| 69. | నెత్తురు కథ | తక్కెళ్ళ బాలరాజు | 175 |
| 70. | తెగిపడ్డ దేహాల తెగువ | జి. సుబ్బారావు | 178 |
| 71. | ఆకాశమంత అరాచకం | వడలి రాధాకృష్ణ | 181 |
| 72. | మనువ్యాధి | దానక్క ఉదయ్‌భాను | 183 |
| 73. | తెగిపడిన మృత్యువు | యస్.కె.డి ప్రసాదరావు | 185 |
| 74. | ఒక పిడికిలి కావాలి | వెల్దండి శ్రీధర్, | 186 |
| 75. | మట్టి నాకు మహాస్వప్నం | దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి | 188 |
| 76. | మృగాల వేట | ఎం.కె. కుమార్ | 189 |
| 77. | దళిత విశ్వం | షంషీర్ అహ్మద్ | 191 |

78. మూగవాళ్ల వేట ప్రదేశం... డాక్టర్ జి.కె.డి.ప్రసాద్ 192
79. అంతిమ తీర్పు ఈమని శేషయ్య 195
80. ఎగబడుదం-రాండిర కల్వకోలు మద్దిలేటి 197
81. గుప్పెడు జీవితం కె. నాగసత్యనారాయణ 199
82. రాక్షస క్రీడ మల్లారెడ్డి పద్మనాభరావు 201
83. తిరగబడండి అణచబడ్డ దళితులారా!! జక్కం నాగేశ్వరరావు 202
84. లక్ష్మింపేట!-లక్ష్మింపేట! ఎల్.వి. ప్రసాదరావు 204
85. వర్ణమాల డా॥ జి.వి. రత్నాకర్ 206

మరికొన్ని వ్యాసాలు....

లక్ష్మింపేట దళిత మృతవీరుల ఆశయాల్ని సాధిద్దాం దుడ్డు ప్రభాకర్ 211
లక్ష్మింపేట దాడి లక్ష్యం, లక్షణాలేమిటి? ఉ.సా. 216
లక్ష్మింపేటలో నెత్తుటి నేల ఈ కులాధిపత్య రాజ్యానికి వేస్తున్న ప్రశ్న కత్తి పద్మారావు 231
దళితులు భూమి అడిగితే బొజ్జా తారకం 237
లక్ష్మింపేట మాలలపై నరమేథం... నూకతోటి బాబురావు 242
100 రోజులయినా భయం గుప్పిట్లో మగ్గుతున్న లక్ష్మింపేట జ్వలిత 260
లక్ష్మింపేట మారణకాండ - కుల స్వభావం సుదర్శన్ 264
దోషులైన తూర్పు కాపులను అరెస్టు చేసి...... గెద్దం ఝాన్సీ 270
'లక్ష్మింపేట' కులసమస్యే దుడ్డు ప్రభాకర్ 273

# భూగర్భశోకం

ప్రతీ చరణమూ మరణమేనా!
ఎవడు కట్టాడ్రా ఈ పాటని?
ఏడ్చిన ఏడ్పునే ఏడ్వమంటున్నారు
చచ్చిన చావునే చచ్చినంత సులువు కాదురా ఇది
నన్ను పట్టుకొని పూలచెట్టును ఊపినట్టు ఊపేశాక,
నా కన్నీటి గుత్తులన్నీ రాలిపోయాక,
ఇంకా ఏముంటాయి ఒలికించటానికి?
ఎండిపోయిన కొమ్మలవైపూ,
                    పొడిబారిన కన్నుల వైపూ ఎంత చూసినా ఒక్కటే
నేనూ మీలాగే తెగిన శిరస్సుల మధ్య తిరుగాడుతున్నాను
తండ్రిమొండాన్ని ఒడిలో పెట్టుకున్న చెల్లి అడిగింది:
'అన్నా ఏ తలల్ని వెతుకుతున్నావ్?
                    ఎత్తిన తలల్నే కాదు, దించిన తలల్నీ నరికేశారు'
'నేను కుత్తుకల్ని కాదు చెల్లీ,
                    కుత్తుకల్ని చూసి భయపడ్డ కత్తుల్ని వెతుకుతున్నాను'
ఆమె కన్నార్పకుండా చూసింది. నీళ్ళు ఆవిరయ్యాయి
నిద్ర లేని దీర్ఘరాత్రిలాగా, ఏడుపు రాని నిటూర్పు

నెత్తుటి మడుగుల్లోనే నడుస్తున్నాను
బాహువులు లేని భర్త దేహాన్ని మోస్తున్న భార్య అడిగింది.
'తమ్ముడూ, ఏ చేతుల్ని గాలిస్తున్నావ్?
                    ఓడించిన చేతుల్నే కాదు, జోడించిన చేతుల్నీ తీసేసారు'
'అక్కా, నేను చేతుల్ని కాదు,
                    చేతులకు చిక్కిన నాగళ్ళను గాలిస్తున్నాను'

రెప్పలు టప టపలాడిస్తూ చూసింది. చుక్క రాల్లేదు
కురవబోయి ఆగిన మబ్బుల్లాగా, గొంతు పెగలని దిగులు
అరవయ్యేకరాల భూమిలో సంచరిస్తున్నాను
మెలికలు తిరుగుతున్న నిండు చూలాలు అడిగింది:
'బిడ్డా, ఏ గర్భాలను శోధిస్తున్నావు?
            కడుపుతో వున్న స్త్రీలనే కాదు.
            పొట్టు మీద వున్న చేలనూ చిదిమేశారు'
'గర్భాలను కాదు తల్లీ! తొక్కిన పశువుల్ని గాలిస్తున్నాను'
ఏడ్వలేక నవ్వబోయింది. కన్నీటి జాడలేదు
అద్దం తిరిగిన బిడ్డను కనలేకపోయినట్లు, నొప్పినుంచి దించుకోలేని దుఃఖం
అవును
మోడయిన చెట్టునూ, ఎండిన ఏరునూ, ఏడ్వలేని మనిషినీ, అన్నీ నేనే
నేను పుష్పించటమంటే భోరున విలపించటమే
నేను ప్రవహించటమంటే గుండెలు బాదుకోవటమే
చాలు
నేను నలిగి ముక్కలవుతున్నప్పుడు
            మీరు ఎగిరి చప్పట్లు కొట్టింది చాలు.
నేను విలవిలలాడుతున్నప్పుడు మీరు గలగలా నవ్వింది చాలు.
నేను వాడంత చిన్నబోయినప్పుడు.
            మీరు ఊరంత పెరిగిపోయింది చాలు
నాకు తెలుసు
నా చలనం మీకు వినోదం
వలలోని చేప పిల్ల పెనుగులాటే చలనమయితే,
            నేను నిశ్చలనాన్నవుతా
వధ్యశిలపై గొర్రెపిల్ల ఆక్రందనే శబ్దమయితే, నేను నిశ్శబ్దాన్నవుతా
హంతకుడిచ్చే ఎక్స్‌గ్రేషియాయే శోకమయితే, నేను అశోకాన్నవుతా
రాల్చటానికి అశ్రువులు లేని అశోకవృక్షం-
కలలు తొలగిన ఆడపడుచుతనంలాగే వుంటుంది
హరివిల్లు ఎరుగని అనాథాకాశంలాగే వుంటుంది

నిండు వసంతంలో కోకిలమ్మ మౌన వ్రతంలాగే వుంటుంది

ఏడ్వకుండా వుండటం కష్టంగానే ఉంది.
కానీ లోలోపల కాలు దువ్వుతున్నట్టుంది
కాక వేసుకుంటున్నట్టుంది. నోటిలో చుట్టను
తిరగేసి పెట్టుకుని గుప్పుతున్నట్టుంది
నిప్పును మింగి పొగలు కక్కుతున్నట్టుంది
నాలో నేను మందుగుండు కూరుకున్నట్లుంటుంది
కంటి చెమ్మనే కాదు, ఒంటి చెమ్మనంతా ఆవిరి చేసుకున్నట్టుంటుంది
ఉత్త కట్టెనయి పోయినట్టుంది

చిగురించినంత వరకూ చీదరించుకున్నారు
పుష్పించినంత వరకూ తుంచుతూనే వున్నారు
పెనుగాలికి సుడులు తిరిగినప్పుడెల్లా పెదవులపై జాలిచూపారు
ఏడ్వటం మానేసిన చెట్టును ఏమి చెయ్యగలరు?
ఏడ్వటం మానెయ్యటమంటే-
కొమ్మలు చాచీ నీడకు రమ్మని అడుక్కోవటమూ,
పండ్లిచ్చి రాళ్ళతో కొట్టించుకోవటమూ,
తనువంతా గంధమయి తుపుక్కున ఉమ్మించుకోవటమూ
నిలుపు చెయ్యటమే

పొడి పొడిగా, వేడి వేడిగా, మంట మంటగా వుంది
మొండి బారిన చెట్టుకు చిగురు బదులు పొగరు పుడుతుందని తెలీదు
కోపం కోపంగా వుంది. పులులు పురుగుల్లా వున్నాయి
పువ్వు పూయని తరువుకు పగ పూస్తుందని తెలీదు
కొత్త కొత్తగా వుంది. ఇలాగే ఉండిపోవాలన్నంత మత్తుగా వుంది..

ఎందుకో, వచ్చిన దారిన వెళ్ళాలనిపించింది
నే తడిసిన చరితను ఎండగట్టాలనిపించింది
చెట్టుకు దయచూపటం తెలుసు
కట్టెకు దహించటం తెలుసు

తడిసిన వృక్షం మరో తడిసిన వృక్షాన్ని వెలిగించలేదు
ఇప్పుడు నేను దగ్ధ వృక్షాన్ని...
తడి ఆరిన ఏ మనిషినయినా వెలిగించగలను

చితిపేర్చి నిప్పుకోసం వెతుకుతున్న కాటి కాపరిని కలిసాను
నన్ను కౌగిలించుమన్నాను. జ్వలించామిద్దరమూ
రెండు పొడి రాళ్ళ మధ్యే కాదు,
ఎండిన రెండు దేహాల రాపిడికీ నిప్పే పుడుతుంది.

మోగని డప్పును చేత బట్టిన ముసలి తాత ముందు నిలుచున్నాను
నా తల నిమిరాడు. అగ్ని కిరీటం వచ్చిపడింది
రెండు కరెంటు తీగల్నే కాదు,
ఆకలిగొన్న రెండు పేగుల్ని కలిపినా మంటే పుడుతుంది

నీరింకినతనాన్ని నేనిప్పుడు నిలువెల్లా అనుభవిస్తున్నాను
నే మండుతూ నలుగుర్ని మండిస్తున్నాను
తాకని తనాన్ని తగలేస్తున్నాను
చెట్టుకే నీరు, కట్టెకు నిప్పే
నీ నాభి రహస్యం తెలిసింది నాకిప్పుడు
నీకు ఊరే భూమి, భూమే ఊరు
వెలి వేయటమంటే-
నన్ను నేల మీద నుంచి గాలిలోకి విసిరేయటమే
భూమ్మీద నా కాలు లేదు కనుకే, బువ్వలో నా వేలు లేదు

రైతుగానే చనిపోగలవు నువ్వు
బతికున్నా రైతనరు నన్ను
చెట్టంత కూలీగా చచ్చి
కట్టెంత రైతుగా అవతరిస్తాను

నా ప్రేయసి నలుగుపెడుతోంది చూడు
నా కట్టెను తొలచి తొలచి, వలచి వలచి, మలచింది చూడు
నేనిప్పుడు వెలిని వెలివేసే నాగలిని

భూగర్భగుడిలో ప్రవేశించే భక్తుడిని
నన్ను కడుపులో పెట్టుకోవటానికి
నా తల్లి తహతహలాడుతోంది చూడు
నేను ముడుచుకుని ముడుచుకుని
అమ్మ వొడిలో గుండ్రంగా వొదుగుతాను చూడు
నేనిప్పుడు పంటను మోసుకుపోయే బండి చక్రాన్ని
భూమాత నుదిటి మీద కుంకుమ పొడిని

చేవ దేరిన చెట్టునే
చేమ చచ్చిన కట్టెనే
నరుకు. ముక్కలు ముక్కలుగా నరుకు. నరికే కొద్దీ,
చెట్లు కూలాతాయేమో కానీ, కట్టెలు రెట్టింపవుతాయి
తరుగు, తునకలు తునుకలుగా తరుగు. తరిగే కొద్దీ
ప్రేమలు చెరుగుతాయేమో కానీ, పగలు చెలరేగి పోతాయి

రా. నే వచ్చిన దారిలోనే మారిన దృశ్యాలు చూడు
'ఎక్కడికి వెళ్తున్నావు చెల్లీ, నీ తండ్రి మొండాన్ని తీసుకుని?'
'చివరి కోరిక తీరుస్తున్నా.
నా తండ్రి చేతుల్తో కలల్ని చిమ్మినట్లు, విత్తనాల్ని చల్లిస్తున్నా'

'అక్కా! బాహువులు లేని భర్త దేహంతో ఎక్కడికి?'
'వీలునామా రాయిస్తున్నా, తెల్లకాగితంపై వేలి ముద్రలు
నొక్కించినట్లు, నల్ల బురదలో కాలిముద్రలు వేయిస్తున్నా'
'తల్లీ! నిండు గర్భంతో ఎటువైపు?'
'పండిన చేలో పకపకా నవ్వగల శిశువును ప్రసవిస్తున్నా'

ముక్కలు ముక్కలయిన నేను
చేనుకు నిప్పుల కంచెనవుతాను
సహనమూ కాదు, మరణమూ కాదు-
దహనమేరా నా పాటకు చివరి చరణం

***- సతీష్ చందర్, 9866192685***

---

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1710**

***